ఆంధ్రభూమి వివిధ వ్యాసావళి

ఆదివారం 1-1-1967

"నభూతో నభవిష్యతి"

చాలా వరకు మన కవుల ఏ ఒక్కరి చరిత్ర పరిశీలించినా లేక ఏ ఒక్క కావ్యాన్ని పరిశీలించినా వాటన్నిటి మన ఆంధ్రదేశంలో తగు రాజాదరణ-పోషణ-సమ్మానములుండి చెలుగులొంద వచ్చాయని అది కవియైన నన్నయ గారి కాలమునాటి నుండి క్రమంగా మనము పరిశీలించగలము గాని ఎందువల్లనో సరిగ్గా ఈ ప్రకృతిని పూర్తిగా జయించి ఆంధ్ర ప్రజానీకపు ఆశాల గోపాలాన్ని ఉప్పొంగులూగించి-ఆంధ్రుల కాళ భక్తి మయ జగత్తును సృష్టించి ప్రాపంచిక మభాన్ని వదలి, హాలికుడై కవిసార్వభౌమత్వాన్నిదున్ని, భాగవతమనే భక్తి రసాన్ని సృష్టించి ఆ భక్తి పండిత పామరులకు సమంగా పంచి యిచ్చి, కీర్తిమంతుడైన భాగవతభక్తుడు ఒమ్మెరపోతన.

"భాగవతము తెలిసి పలుకుట చిత్రంబు
కూలికైన తమ్ము చూలి
కైన విబుధ జనుల వలన-విన్నంత
కన్నంత తెలియ వచ్చినంత తేటవరుతు"

నిజముగాఇది చిత్రము. పోతన వంటి మహాభక్తుడిని భాగవతమువంటి మహాకావ్యాన్ని గురించి ఎవరు ఎన్నిసారు బ్రాసినా, లేక ఏమని కొనియాడినా అది తనిని తీరకనే అట్టి భాగవత కావ్యచిత్రముమగూర్చి తెలియవచ్చినంత అలుపగ్గినవాడు సరిగా పోతన యంచె-భక్తి పోతనయేగాని మరొకరు కాజాలరు!

భాగవత కావ్యానికున్న ఖ్యాతి-ఆధ్యాత్మిక చింతనలోగాని భక్తి రసావేశములోగాని భాషామాధుర్యములోగాని తొట్టు తొలి మహాకావ్యము వైగా భారతీయ భావలన్నిటిలోకి ముందుగా తెలుగులో ఈ భాగవతమవతరించినది. భక్తి చింతనలోగాని భక్తి రసోత్కర్షలోగాని ప్రజలందరి మన్ననవాడని ఈ కవికి దీటుగా ఆ కావ్యానికి సాటిగా నభూతో నభవిష్యతి యనునట్లు మరొకటి యుద్భవించ జాలక పోవుట దీనికున్న మరొక ప్రత్యేకత.

ఈలాంటి ప్రత్యేకతలు ఇక ముందు టింతరించగలవో యేమోగాని ఇప్పటికి వేలాది సంవత్సరములు గడిచి పోయినా చరిత్రలెన్నో మారినా పరాయి ప్రభుత్వములో సహితము భారతీయుల ఆధ్యాత్మిక చింతనగాని వారి వేషభాషలు కాని, వారి కావ్య విలాసముగాని అగిపోలేదు. గనుకనే భారత దేశంలో విశేషించి ఆంధ్ర దేశంలో వాడవాడలా పల్లెపల్లెలా, పట్టణాలలో బాలురు, వృద్ధులు, స్త్రీలు పురుషులు అనకుండా వారి వాలుకలపై భాగవతంలోని ఏ ఒక్క పద్యమైనా నాట్యమాడక యుండియుండదు. ఇది భాగవత కావ్యానికున్న మరొక ప్రత్యేకత.

పోతన కుటుంబమొక భక్తి స్వరూపం సహజంగా సంక్రమించిన ఈ భక్తి పాండిత్యము, పోతన కావరించుటలో ఆశ్చర్యముగాదు. కాని కానట్టి భక్తి చేత తరించి, ఆంధ్రుల సందరిని తరింప జేయుట, ఆ ఖ్యాతి చిరస్థాయి యగుట సామాన్య విషయముగాదు అదొక విశేషము.

సుఖవిముకత-వినయశీలత్వము

కాగుగా పరిశీలిస్తే ఏ ప్రాణిలోనైనా భక్తిభావము కుదురుకొనడానికి కారణాలు, నిర్హంకారమైన సాధు ప్రకృతి యని మనము గమనిస్తాము. అది పోతనకు చిన్న నాటి నుండి లభ్యమైనందున అతడెంతో వినయశీలి భక్తి తత్పరుడూ అయి యున్నాడు. ఇట్టి తన వినయశీలత్వము తన పురాకృత పుణ్యములను గూర్చి ఈ విధంగా తెలుపుకొన్నాడు

"ఒన రన్నన్నయ తిక్కనాది కవులి
య్యుర్వీం బురాణావళుల్
తెనుఁగుంజేసియు మత్పురాకృత శుభా
ధిక్యంబు దానెట్టిదో
తెనుఁగుంజేయరు మున్ను భాగవత
మున్ దీనిం దెలిఁగించినే
జనసంబుల్ సఫలంబుఁ జేసెద పున
ర్జన్మంబు లేకుండగన్"

భక్తిలేని జీవితం, వర్ణజీవితం, భక్తి మయ జీవితం సుఖాన్ని వాంఛించదు, అనునది పోతనయొక్క ప్రకృతి అది విరాగిలక్షణ మంటారు కొందరు ప్రాపంచిక అనుభవము లేదంటారు మరికొందరు. కానచ్చు-అయినా పోతన వంటి భక్తులు అరుదుకదా'

"శేషులారంగ శిపుని పూజింపడేని నోరు
నొవ్వంగ వారికీర్తిమదువడేని
దయయు సత్యంబులోను గాదలపడేని
కలుఁ జేసి పిల్లులకుపు నేటు!"

ఇక ఇంత పిపుడు మంతస్తత్వము గలిగిన పోతనయొక్క ఈ భక్తిలక్షణ మేమిటి? కదిలావ్వంలో రసమందుమా లేక భావమా? సవరసములలోదీనికున్న స్థానమేమి అనువది అలంకారికులకు ఇది తెలనినమన్య. పోతన గనుకరచిన రసభావములను చూచినా - అతని అనుభూతులను పరిశీలించినా-భక్తిరసము గూడా భావకుతోడై రసకల్పనకు కారణమగుచున్నదని తెలియవచ్చును గాపున భక్తియొక రసమని చెప్పవచ్చును. భాషా పరిణామ విశాసమందు పూర్వము ఏర్పరచిన రసములు తొమ్మిదే అనుసంఖ్య మారినమూ ఫరవాలేదు.

ఇక ఈతని సుఖవిముఖత-కృతినమర్పణాదుల గూర్చిఈ వరకే కథలెన్నో లోకంలో వ్యాపించియున్నవి ఈతని మనః ప్రకృతిని బట్టి-ఈతనికి మానవ స్పృహపై ఏ మాత్రము విశ్వాసము లేదని భాగవతరచనను బట్టితప్పకచెప్పవచ్చును. గాని ఎందువలనినో పోటిక-సర్వజ్ఞ సింగనకై బోగినీదండతనమొక చెప్పి-రానిశాతనిని కృతికర్తను చెసియున్నాడు. గనుకసర్వజ్ఞునితో ఏదో సంబంధముండి యుండియే-అగా భాగవత కృతిపై కొంత ప్రభావము పడియుంటుందని. అట్టిఊహ అతర్వాత ప్రబలంగా వ్యాపించింది అందుకు తగి

తేరాల

సత్యనారాయణ శర్మ

నట్టు ఈక్రింది పద్యాలుకూడాలోకంలో గానవస్తున్నాయి.

"కాలరసాల సాలనవ పల్లవ కోమల
కావ్య కన్యకన్
కూళలకిచ్చియప్పుడువుఁకూడు భుజించుట
కంటె సత్కవుల్
హాలికులైన నేమి గవహాంతర సీమల
కందమూల కౌ
ద్దాలికులైన నేమి నిజదారసుతో
దరపోషణార్థమై."

"కాటుక కంటినీరు చనుకట్టు
వయింబడనేల యేడ్చెదో
కైటభదైత్యమర్దనుని గాదిలికోడల!
యోమదంబ! యో
హాటక గర్భరాణి నిను వాకటికిం
గొనిపోయి యల్లి క
ర్ణాటకిరాట కీచకులకమ్మ ద్రౌపది
భారతి! "నిజమే! పోతన

ఈ పార్థివంచిక సుఖములందు విరాగుడు. అతని శరీరమెల్ల భక్తితోనిండినది. అట్టిభక్త్యావేశముగల ఈ మహాపురుషుడు- తనకావ్యాన్ని పరులకంకితమొనర్చి-సుఖ ప్రాప్తికి అఱ్ఱు లెట్లు బాచును? అసంభవము. భాగవతం పలికినా, భగవదర్పణే యనుకున్నాడు. అందుకు కోరదగిందల్లా ముక్తియేయనుకున్నాడు ఆదిలోత్తిగా నిరాపేక్షయైనఫలితంగదా! గనుక ఈ విషయములో, ఇట్టితలపు ఆతనియందు నివులంగా గోచరిస్తూ యుంటుంది అందుకు ఈ పద్యము చదవండి.

"ఇమ్మనుశేశ్వరార్పణముల కిచ్చిపురంబులు
బాహనంబులున్
కొన్నివుచ్చుకొని పొక్కి శరీరమువాని
కాలుచే,
సమ్మెట్రవేటులంబడక సమ్మతి
శ్రీహరికిచ్చి చెప్పెనీ.
బమ్మెరపోతరాజొకడు భాగవతంబు
జగద్ధితంబుగన్"- ఇవియాతని ప్రాపంచిక విషయవిముఖతకు గొప్ప నిదర్శనములు

ఊహాజనితములపై విశ్వాసా విశ్వాసములు

భాగవతమందలి శిథిలపంచమ షష్ఠ ఏకాదశ ద్వాదశ స్కందములు-తొలి నుండిడేయే పోతన రచించలేదని గనుక ప్రస్తుతము లభ్యమగు సారయ, సంగయ, గంగిసారుల రచనలు పూరణలుగావని-అవి పోతన ఆదేశము వల్ల నేకూర్చబడి యుంటాయని కొందరు చెప్పుచున్నారు. ఏవిషయములో నైనా సరియగు సాధారములు లభించనంత వరకు-ఉన్న ఆధారములబట్టి ఊహ చేయవలసి రావచ్చును అయితే ఇది విశ్వాసమగునట్టిది గావలసియుండును. పోతన విషయములో అతని ఆశయం మరియు పూనికా బలంగా అగుపడుతున్నవి. రామ భద్రుడే ధ్యేయముగా ఆతనిని పాలికించ బూనినాడు ఆ పలుకులు చిన్న తర్వాత ఈలాంటి ఆలోచన చేయ మనస్సు ఒప్పదు

పోతనకాను భాగవతం పలుకుకాలనన్నాడు. ఎక్కువ సంఖ్యలో (8 స్కంధాలు) ఆయన కావ్యం మనకు లభించియుండి. తక్కిన వాలుగు స్కందములు శిష్యులైన సారయ సింగయ గంగనలు కూర్చినట్లు గానవచ్చును. అందుకు కారణ, వారెవరికి నుండి సరిగా తెలియగాదు. ఈ తెలియనిదానిపై-ఊహాసౌధ "పోతనకు-ఈ చదవ వాలాలాలము పట్టియుంటుంది కాబట్టి-ముఖ్య భక్తిరస ఘట్టాలే కొన్ని అనువదింత దలిచాడని- ఇక మిగిలిన భాగాని

గమనము

—(o)—

కొత్తమ్మరెడ్డి కేశవరెడ్డి

చదువైన కొడజాతి బిండలో
పుట్టి ప్రాకులాడు నెలయేటి గమనంలా శైశవం గడచిపోయింది.
స్వస్థానం శిఖరాగ్రం అని తెలిసి
గమ్యస్థాన మెటుగక కుచ్చించి
దూకిన నెలయేటి గమనంలా పాగింది.
ఉత్సాహంతో ఉద్వేగంతో
ఉఱకలు వేసే బాల్యం
నెలయేఱు మైదానం చేరింది
గమనం మందగించింది.
ఇఱుదఱులూ
మధురమధుర వీణా నిస్వాణాలుగా
చెలరేగే విహంగ కలకల కూజితాలూ
వికసిత వివిధ పుష్ప సుగంధయుక్త
మందమలయ మారుత వీచికలూ
చుట్టూ రమణీయంగా పరచుకొని
యున్న ప్రకృతి
నాలో ఒక కొత్త కోర్కెకు శాచిబ్బాయి
ఫలితం నాకు మరొక
బాటసారి తోడవటం
కాల గమనంతో పోటీపడుతూ
నెలయేటి జాతివెంట
జీవనదీ తీర ప్రాంతానికి
చేరడం మా ప్రయాణాంతర్యం.
నెలయేరు సాగిపోతూనే వుంది
కాలం గడచిపోతూనే వుంది.
విరిసే మొగ్గల నవ్వులు
చిగిరే గాలుల శ్వాసలు
పండే పంటల పలవులు
ఖురిసే చినుకుల తలపులతో
కాల గమనాన్ని విస్మరించాము.
నెలయేటి జాలు పన్న గిలింది.
గడచిపోయింది వసంతం
అడుగిడింది గ్రీష్మం
ముకుళించే మొగ్గల మూగభాష
పీచేగాలుల నిట్టూర్పులు
వాడిరాలే ఆకల రేకులు
కాల గమనంతో మాకు కలిగిన
అనుభవాలు
కాలం గడచిపోతూనే వుంది
నెలయేరు జీవనదిని చేరింది

"హోమవర్క్"

నలుగురు స్నేహితులు కలుసుకున్నట్లుగా ఉంది పుల్లి బాపులి వద్ద చౌరాస్తానందడి. చౌరాస్తాకు దక్షిణ హస్తలాఉన్న రోడ్డు కెదమప్రక్కగా ఒ బ్రాంచెన్ పెన్నుసల దుకాణం, నిరాడంబరంగా ఉంది. దుకాణం చిన్నగా ఉన్నా ఎప్పుడూ గిరాకీతో కిటకిటలాడు

కథానిక

తుంది. అదుకాణానికి ఉన్న పెయ ప్రతిష్ఠలు మరోదుకాణానికి లేదంటే అతిశయోక్తి కాదు.

శశి తనపెన్నుకు పాళీ వేయించుకోడానికి వచ్చి నిల్చుంది. వచ్చి వదయిదు నిమిషాలయింది. అయి నా తనవంతు రాలేదు. ఎవరో ఇరువురు వ్యక్తులు ముందునిల్చున్నారు ఇంకోఅతను తన పెన్ రిపేరింగ్ కిచ్చాడు వెంటనే వాని

బి. ఆగరాజు

వివరాలు రాసుకొని రసీదుఇచ్చాడు దుకాణపాయన.

శశి ఆరవ తరగతి చదువుతుంది. క్వార్టర్లీ పరీక్షలుజరుగుతున్నాయి మిడ్ టర్మ్ నెలవులిచ్చారు నెలవులన్నీ ఎంతో హాయిగా ఆహ్లాదంగా గడపుకోవచ్చునను కుంటుంది. పరీక్ష లవగానే నెలవుల తలచుకొని పెన్నిధి దొరికిన నిధుపేదలా మురిసిపోయింది తన మురిపెమంతా "ముందు మురిసినమ్మ వందగ గుర్తెరుగదన్నట్లుగా" నీరుగారిపోయింది

టీచర్లందరూ ఎవరివిషయం మట్టుకు వారు జరిగిన పరీక్షాపత్రాల్లో పేటక్క ప్రశ్నకూడా వదలకుండా ఓ ఎనబది పేజీల నోటుబుక్ ప్రత్యేకించి హోంవర్కు చేసుకరమన్నారు. ఉన్న తొమ్మిదిరోజుల నెలవుల్లో ఓరోజు బతుకమ్మ పండక్కు మరోరోజు దసరా పండక్కు పోగా మిగతా ఏడురోజుల్లో హోంవర్కు ఊపిరి సలుపనిచ్చేట్లులేదు. నెలవుల్లేకున్నా బాగుండును. నెలవు లొచ్చి ఏంప్రయోజన? హోంవర్కును తలచుకోగానే గుండె దడదడమంటుంది ఆ హోంవర్కుపై నే ఈనెల మార్కులు వేస్తారట అంటేత ఏది సమయానా హోంవర్కు చేయాల్సిందే నియమిత గ్రూప్ తెనివారికి మార్కులు తగ్గించి వేస్తారుట! ఎన్ని తగ్గిస్తారోఏమిటో! శ్లాసులో అవిషయం తెలుసుకోవాలన్నా ఎవరికీ దమ్ములేవు. ఉన్నా ఏదో కారణాంతరాలవల్ల గమ్మున ఊరకుంటారు. తమాఅంతే.

పిల్లల్లో భయభక్తులుండాలి. వీనిలో పదిలోపించినా క్రమశిక్షణ దెబ్బతింటుంది. విద్యా ప్రమాణాలు పడిపోతాయి. అమ్మవాన్నల తరువాత అధ్యాపకులే అందుకు బాధ్యులు.

ఆ స్కూల్లో పిల్లల భయకారణం మేడమ్ సుజాత. పిల్లలేకాదు టీచర్లు కూడా హడలిపోతారు. అందుచేత ఆ స్కూల్లో ఎప్పుడు జరగాల్సిన పనులు అప్పుడు తప్పకుండా జరిగిపోతాయి. ఒకోసారి మార్యచంద్రులు తమవేళ తప్పకాలేమో! కాని ఆ బల్లో మాత్రం అలాకాదు. దానికంతటికీ కారకురాలు మేడమ్ సుజాత ముందు వాగలి చక్కగానడిస్తే వెనకవన్నీ చక్కగా నడుస్తాయి.

మేడమ్ అంటే విద్యార్థులకు భయ మెందుకో తనకు బోధపడలేదు భయపడ్డానికి కొన్ని కారణాలుంటాయి ఇక్కడ అవేమి లేవు. మనిషి బొద్దుగా వల్లగా భయంకరంగా ఉండా అంటే అదీలేదు. పోనీ బెత్తంతీసుకొని ఎవరినైనా కొడుతుంటా అంటే అది అంత కన్నా లేదు. ఏదో తెలియని దివ్యశక్తి ఆమెలో నిగూఢమైనది. అది అందరినీ అవలీలగా తనవశం చేసుకుంటుంది. కారణాన్నో మార్లు ఆలోచించింది ఇంతకు ముందు కాని సమాధానం సరిఅయిందీ చిక్కలేదు. అది శేష ప్రశ్నగానే మిగిలిపోతుంటా అని వాపోయింది శశి.

ఓ సారి తన కానుమేటు రమను టీచర్, మేడమ్ వద్దకు తీసుకు వెళ్ళమంది మానిటర్ తో. ఆవాటో అందరూ హోంవర్కు చేసుకొచ్చారు. రమ మాత్రం చేసుకరాలేదు ఏకాకిగా ఏరే పినట్లు రమ ఒంటరిగా మిగిలిపోయింది. అంతేత మేడమ్‌వద్దకు తీసుకెళ్ళమంది టీచర్. అంతే రమ ఏడవడ వణకిపోసాగింది. కండ్లల్లో నీళ్ళునిండుకొచ్చాయి మరుక్షణమందే కన్నీరు నున్నని చెంపలమీదుగా జారిపోసాగింది ముఖము కందగడ్డే అయింది. ముద్దుగా ముచ్చటగా మొనదేలిన వాని సహితం నీరుగార్చ నారంభించింది. రమ తన కళ్ళూ-ముక్కూ తుడ్చుకుంటు వెక్కి వెక్కి ఏడ్చింది ఏడుస్తూ ఏడుస్తూ ఆవాటికి తనను క్షమించమని కోరింది. హోంవర్కు చేసకపోవడానికిగల కారణం వివరించింది శనివారంనాడు కాస్త అశ్రద్ధ వహించేంది నిజమేనని ఒప్పుకుంది. ఆదివారంనాడు చేసుకోవచ్చు వస్తానీ

(మిగతా 4వ పేజీలో)

వాచ్‌మన్

సూర్యభగవానుడు పడమటదిక్కున ఎర్రబారిన ముఖంతో ప్రకాశిస్తున్నాడు. మసకమసకగా చీకటి క్రమ్ముకుంటున్నది. కాపలాదారుడు రెరువు గట్టున నిల్చుని నిశితంగా పరీక్షించాడు. షికారుకు వచ్చిన జనమంతా తిరిగి ఇళ్ళకు వెళ్ళిపోయినారు. ఎక్కడా ఎవ్వరూ లేరు. కాని ఒక్కడు మాత్రం ఉత్తరాన రెరువులో పాదాలుంచి విరాగంగా తన చేతిలోని చేపలుపట్టే పని ముట్టును చూస్తున్నాడు. అతడ్నిగురించి పట్టించుకొన్నందువల్ల ప్రయోజనంలేదు అతడు అర్ధరాత్రి వరకు ఏదోఒకటి దొరికించాకా అక్కడే వుంటాడు.

కాలూకా ఆఫీసులో తొమ్మిది గంటలు కొట్టారు. చుట్టూవున్న ముళ్ళ తీగగుండా బికారిగా తిరిగే నక్కలు ప్రవేశించలేదని కాపలాదారుడు నిశ్చయించాడు.

ఇక వెళ్ళామని అనుకుంటూ తిరిగి చూశాడు. ఒక వందగజాల దూరంలో ఒకఆకారం వంకరటింకరగావున్న రెరువు మెట్లమీద తచ్చాడుతున్నట్లుగా అగుపించింది. అదేదో దయ్యమని ఒక క్షణం భావించాడు తిరిగి ఆలోచించి అదేమిటో చూద్దామని నిర్ణయించుకున్నాడు. ఎటూగాని ఆ సమయంలో స్నానం చేయుటకు ఎవ్వరైనా వచ్చివుంటారా. దగ్గరకు వెళ్లాడు. గట్టుమీద నిలబడి చూస్తే అదొక స్త్రీ ఆకారంగా కన్పించింది. ఆమె నీటిలో దిగి చివరిమెట్టుమీద ఒకటి పడేసింది. బహుశ ఉత్తరం అయి వుంటుంది. మోకాలిదాకకు నీటిలో దిగి నిలబడి ప్రార్థనచేస్తున్నట్లుగా వున్నది. ఇట్టి భయంకరమైనఅమానుషకృత్యాలు జరిగితే పోలీసులు రావటం విచారణ జరపటం, లేనిపోని నిందలు రావటం తత్ఫలితంగా రెరుకువున్న మంచిపేరు కాస్తా పోతుంది.

"బయటకురాండి—రాండి" అంటూ కేకలువేశాడు, ఆమె తలత్రిప్పి చూసింది "అక్కడ నిలబడద్దు—దిక్కులు చూడకండి—త్వరగా రాండి—జలుబుచేస్తుంది తొందరగా రా రా బాబి" ఆవేశంగా అన్నాడు.

మెట్లుదిగాడు. ఉత్తరం తీసికొన్నాడు తొందరగా దీపం వెలిగించాడు దీపాన్ని చేతిలో పట్టుకుని "నా కిష్టంలేదు. ప్రతి బాట్లు రెరువుకు ఎందుకు రావటం? మీరు రావాలనుకుంటే రైలు యింజనుక్రింద పడండి"అన్నాడు.

దీపం కాంతి ఆమె ముఖంమీదపడ్డది. ఆమె యవ్వనంలో వుంది. దుఃఖభారంతో కృంగిపోయినట్లుగా కన్నీటి ధారలతో ముఖమంతా చారికలు కట్టింది. ఇంకా కన్నీటి చుక్కలు ఆమె నేత్రద్వయం నుంచి పడుతున్నాయి. ఆమె స్థితిని చూసేటప్పటికి అతని హృదయం ద్రవించింది. జాలి వేసింది. "కూర్చోండి, మెట్ల మీద కూర్చోండి—విశ్రాంతి తీసుకోండి" అంటూ దయగా మాట్లాడాడు. అతను చెప్పిన ప్రకారమే ఆమె చేసింది. అతను కూడా అడుగుమెట్టుమీద కూర్చున్నాడు దీపం క్రిందపెట్టాడు. పొగాకు తుంపు నోటిలో వేసుకున్నాడు. ఆమె రెండు చేతులూ ముఖానపెట్టుకుని ఏడవటం ప్రారంభించింది అతనికి కష్టంవేసింది. "మీరు లేచి ఇంటికి ఎందుకు వెళ్ళరు?" అడిగాడు.

"ఈ ప్రపంచంలో నాకు యిల్లంటూ లేదు." దుఃఖంతోనే చెప్పింది.

"అదేమిటి—ఇన్నాళ్ళు యిల్లులేకుండానే పెరిగారా?"

"నాకు అయిదు సంవత్సరాల వయస్సప్పుడే మా అమ్మ చనిపోయింది."

"అలాగా—అయితే తిరిగి మీ నాన్నగారు వివాహం చేసుకుని మీరు సవతి తల్లిదగ్గర పెరిగారా?"

"ఔను..ఔను, ఆ సంగతి మీకెట్లా తెలుసు?"

"నా వయసు అరవయ్యో పడి దాటింది. మీ సవతి తల్లి నాదలు పెట్టిందా?"

'లేదు—అక్కడే పొరబడుతున్నావు నేనంటే ప్రేమగానే చూస్తుంది. మా నాన్న గారు చనిపోయినరగ్గరనుంచీ ఆమె నన్ను పెంచిపోషిస్తున్నది. మా నాన్న గారు సంపాదించి యిచ్చిపోయిన డబ్బుతోనే కుటుంబం నడుపుకున్నది."

వాచ్‌మన్ ఆకాశాన నక్షత్రాలవైపు చూశాడు. భోజనానికి వేళ దాటిపోయింది. "ఇప్పటికే పొద్దుపోయింది. ఇంటికి వెళ్ళండి"అన్నాడు.

"నాకు యిల్లు లేదని చెప్పలా?" కోపంగా అన్నది

"సవతి తల్లిగారిల్లు ఉన్నదంటిరిగా. ఆమె ప్రేమగానే చూస్తున్నదంటిరి"

"నా బరువుకార్యతలు ఆమెనెత్తిమీద ఎందుకుంచాలి?"

"ఆమె భర్తగారి కుమార్తె మీరు అని ఎవరూ అనరు." అటూ ఒక క్షణం ఆగి మెట్లు ఎక్కాడు. ఇద్దరిమధ్యా మాటలేదు.

మరునాడు ఉదయం పనిలోకిరాగానే వాచ్‌మన్ వెంటనే మెట్లదగ్గరకు వెళ్లాడు గతరాత్రి పెట్టిన ఉత్తరం ఎక్కడైతే ఉన్నదో అక్కడే ఉన్నది. అది తీసి నిన్న సాయంగా చూశాడు తను వెళ్ళిన తర్వాత జరిగిన సంగతి తెలుస్తుందని భావించాడు. ఆ ఉత్తరాన్ని ముక్కలు ముక్కలు చేసి నీటిలో పారేశాడు. వాటిమూలంగా నీటిలో రేగిన అలలను చూశాడు. ఆమెను ఒకతరిగా విడిచివెళ్ళినందుకు నిందించుకున్నాడు. "ఈ చెరువులో ఒక ఆత్మహత్య జరిగిన దానికి నేను బాధ్యుడ్ని" అనుకున్నాడు. ఇక అక్కడ ఉండలేకపోయినాడు, నీటివంక చూడలేకపోయినాడు. కొన్ని మాసాలవరకు అందులోని శవం హాయిగా బయటకు రాదేమో—ఏమో బహుశా లోనకూరుకొనిపోవచ్చుగదా" అని ఊహించుకున్నాడు.

* * * *

కొన్ని సంవత్సరాలు గడిచినాయి. ఒకరోజు సాయంత్రం యింటికి వెళ్ళిపోతూ రెరువు గట్టును నిశితంగా పరీక్షించాడు. ఒక కారు ఆవైపు వస్తున్నట్లుగా చూశాడు ఆకారులోనుంచి ఒకస్త్రీ,పురుషుడు,ముగురుపిల్లలుదిగి రెరువుగట్టువైపు వచ్చారు వాటి దగ్గరగా వచ్చేటప్పటికి వాచ్‌మన్ గుండె జల్లరించినది. ఆ స్త్రీని జాగ్రత్తగా చూచినట్లుగా, పరిచయం ఉన్నట్లుగా తోచింది. సంవత్సరాలు గడిచినా, ఆమె ఆకారంలో వస్త్రధారణలో, ఆభరణాలలో మార్పు వచ్చినా, ఆనాడు లాంతరు వెలుగులో చూచిన స్త్రీ ఆమేయేనని భావించాడు. సంతోషపడ్డాడు. ఆమెను అనేక ప్రశ్నలు అడగాలని అనుకున్నాడు. ముకుళిత హస్తాలతో ఆమెకు నమస్కరించాడు ఆమెఆగి తనతోమాట్లాడుతుందని ఊహించాడు. అయితే ఆమె అదంతాపట్టించుకోకుండా, తెలియనట్లుగా చూచివెళ్ళింది. తరాలాలం అతడు దిగ్భ్రాంతి చెందిన దేకంలా ఆమె వంక చూచాడు. "బహుశ ఈమెమరొకరు కావచ్చు" అనుకుంటూ యింటి దారి పట్టాడు.

మీరు మృదువుగా వేపొరబ్ రాస్తే
అది వెంటనే వెచ్చదనాన్నిచ్చి
హాయిని గొలుపుతుంది...
మీ పిల్లవాడు సులభంగా శ్వాసను
పీల్చుకొని రాత్రంతా
హాయిగా నిద్రపోతాడు.



విక్స్ వేపొరబ్ జలుబులకు ఈ రాత్రేర్పాటుండి.

వైద్యము

క్యాన్సరు, రేడియము, ఆపరేషను లేకుండ డయాబెటిస్ బ్లడ్ ప్రెషరు పిచ్చి, దిర్ఘరోగములు యెన్నటికీ కుదరని వాటి చికిత్సకు. వేమన మెడికల్ హాస్పిటల్.

6, సైదాబాద్ కాలనీ, హైదరాబాదు. 36
టెలిఫోను 43923

(R-4158)

ఆంధ్ర పిలుపు
మీవ్యాధులన్నిటి విషయంలో

వైద్యవాచస్పతి
కవిరాజ్
పండిట్
దుర్గాదత్
శర్మగారిని

దిగువ తెలిపిన కార్యక్రమం ప్రకారం సంప్రదించి సలహాలు పొందండి

హైదరాబాదు: 1-1-67: మ.4-00 నుంచి రా. 7-00 వరకు. 2-1-67: ఉ 8-00 నుంచి మ. 1-00 వరకు. మ. 4-00 నుంచి రా. 7-00 వరకు-శాతవాహన్ హోటల్, కింగ్‌కోఠిరోడ్; ఫోన్ 85591.

నిజామాబాద్: 3-1-67: ఉ. 8-00 నుంచి సా. 5-00 వరకు-శాంతినివాస్

కరీంనగర్: 4-1-67: ఉ. 8-00 నుంచి సా. 5-00 వరకు-శ్రీకృష్ణలాడ్జి

వరంగల్: 5-1-67: ఉ. 8-00 నుంచి సా. 5-00 వరకు-హోటల్ నటరాజ్ బోర్డింగ్ అండ్ లాడ్జింగ్, స్టేషన్ రోడ్, ఫోన్: 262

ఖమ్మం: 6-1-67: ఉ. 8-00 నుంచి సా. 5-00 వరకు-మైసూర్ కేఫ్, బస్ స్టాండ్ దగ్గిర, ఫోన్: 166

ఏలూరు: 7-1-67: ఉ. 8-00నుంచి సా. 2-00 వరకు-వసంత్‌మహల్ లాడ్జి, ఫోన్: 90-ఎ.

కాకినాడ: 8-1-67: ఉ. 8-00 నుంచి సా. 5-00 వరకు - మోడరన్ కేఫ్ లాడ్జ్, వల్లభాయి స్ట్రీట్, ఫోన్: 261

విశాఖపట్నం: 9-1-67: ఉ. 8-00 నుంచి సా. 6-00 వరకు-హోటల్ ఊటీ డాబాగార్డెన్, ఫోన్ 23 31

శ్రీకాకుళం: 10-1-67: ఉ.8-00 నుంచి సా. 6-00 వరకు - హోటల్ ప్రకాశ్

బరంపురం: 11-1-67: ఉ. 8-00 నుంచి సా 6-00 వరకు-ఆనందభవన్ మ్యూనిసిపల్ ఆఫీసువద్ద

విజయనగరం: 12-1-67: ఉ.8-00 నుంచి సా. 6-00 వరకు - ప్రశాంతి విహార్, ఫోన్: 350

తుని: 13-1-67: ఉ. 8-00 నుంచి సా. 6-00 వరకు-విశ్వనాథ్ లాడ్జి

రాజమండ్రి: 14-1-67: ఉ. 8-00 నుంచి సా. 5-00 వరకు-శాంతినివాస్, బోర్డింగ్ అండ్ లాడ్జింగ్. ఫోన్: 267

విజయవాడ: 15-1-67: ఉ. 8-00 నుంచి మ. 1-00 వరకు, మ. 4-00 నుంచి రాత్రి 7-00 వరకు-వెల్‌కమ్ హోటల్, సుమతి బిల్డింగ్, గాంధీనగర్ ఫోన్: 286

గుంటూరు: 16-1-67: ఉ. 8-00 నుంచి సా. 6వరకు-ఉడిపి శ్రీకృష్ణభవన్, స్టేషన్‌రోడ్, ఫోన్: 181

ఒంగోలు: 17-1-67: ఉ. 8-00 నుంచి సా. 6-00 వరకు-కొచ్చిన్ కేఫ్, బోర్డింగ్ అండ్ లాడ్జింగ్.

నెల్లూరు: 18-1-67: ఉ. 8-00 నుంచి సా. 5-00 వరకు-శ్రీనివాస్ టూరిస్ట్ హోమ్, ఫోన్: 86

కడప: 19-1-67: ఉ. 8-00 నుంచి సా. 5-00 వరకు - మణికేఫ్ హోటల్ మ్యాథిస్‌రోడ్, ఫోన్: 376

మదనపల్లి: 20-1-67: ఉ. 8-00 నుంచి సా. 6-00 వరకు - అశోకా హోటల్

అనంతపురం: 23-1-67: ఉ. 8-00 నుంచి సా. 6-00 వరకు - రాయల్ రిపైరింగ్ రూమ్స్, శ్రీనివాస్ బిల్డింగ్, బళ్లారి రోడ్

కర్నూలు: 24-2-67: ఉ. 8-00 నుంచి సా. 6-00 వరకు-పుడ్ ల్యాండ్స్ హోటల్, ఫోన్: 220

ఆదోని: 25-2-67: ఉ. 8-00నుంచి సా. 6-00 వరకు-హోటల్ ప్యాలెస్

రాయచూర్: 26-2-67: ఉ.8-00 నుంచి సా. 6-00 వరకు-మిడ్‌ల్యాండ్స్ హోటల్

మహబూబ్‌నగర్: 27-2-67: ఉ. 8-00 నుంచి సా. 6-00 వరకు-గణేశ్ విలాస్, బస్‌స్టాండు ఎదుట.

సమయానికి లభ్యం కాకపోయినా ఫరవాలేదు. ఈ తేదీలు మారుగా వుండేదుకై విరుదు పిలుస్తున్నవోటికి విమానంలో ప్రయాణం చేస్తారు.

పైన తెలిపిన కార్యక్రమాన్ని గుర్తుంచుకుని వారి అమూల్య సలహాలను హృద్రోగము, గాలిమల బలహీనత అజీర్ణరోగములు, రక్తం విరుగుడు, ఉన్మాదము, హిస్టీరియా, అతి మూత్రము, లుకోడర్మా, ఫిస్టులా, ఉబ్బసము, మూలకంక, పైనసీ మొదలైన భయంకర వ్యాధుల విషయంలో తీసుకోండి

KALPA PHARMACY
Navratna Chowk
JULLUNDUR CITY
(East Punjab)

కలతీర్చిన తగాదా

హాల్లో టెలిఫోన్ గణగణ మ్రోగింది. అప్పుడే సగేష్ కుమార్, సురేఖ, బాబూ, హాల్లో కూర్చొని కాఫీ త్రాగుతున్నారు.

"హలో!.... ఎవరు?.... ఓ! నీవా ప్రభా!....అరే! ! ఎప్పుడొచ్చావ్!!! మీ శ్రీ వారు కూడా వచ్చారా.... అలాగా!.... ఒకవేళ కూడా....ఒయస్.... అక్కడే ఉన్నారు.... ఆఁ.. చెప్తాను. నీ కోసం వెయిట్ చేస్తూ ఉంటాం.... అలాగే.... గుడ్ బై, సురేఖ ఫోన్ పెట్టేసి వచ్చి కూర్చుంది.

"ఎవరితోనో అంత ఉత్సాహంగా మాట్లాడుతున్నావు, అంతటి అదృష్టవంతులెవరో!" అంటూ కొంటెగా చూశాడు సగేష్.

"అదేనండి నా ఫ్రెండ్ మీతో ఒకసారి చెప్పాను చూడండి ప్రభ అని. అదీ దాని భర్త శ్యాంప్‌కని వస్తూంటే అది కూడా వచ్చింది. నన్ను చూడటానికి వస్తున్నానని, మిమ్మల్ని నన్నూ ఎక్కడికీ వెళ్లవద్దంది. వాళ్ళ చుట్టాలింట్లో నిలిచి ఫోన్ చేసింది." అని చెప్పటం ముగించింది.

సగేష్ తన చేతివాచీ చూచుకుంటూ లేచి, "రేఖా! నాకుహాస్పిటల్ కు టైమయింది మరి వెళ్ళటానికి దేవిగారి అజ్ఞ అనుగ్రహిస్తారా?" అన్నాడునవ్వుతూ

"నాన్నా! మలే! నాన్నా ఇప్పుడు ఫోను చేశాడు చూడూ అది ఎవరు నాన్నా" అన్నాడు కొడుకు శంకర్.

"ఇప్పుడు ఫోన్ చేసింది! మీ అత్తగారు! పాయింశాలం మనింటికి వస్తుందిట. నిన్ను మంచిబట్టలు వేసుకుని ఉండమంది."

"పోను నాన్నా, అత్త వస్తుందిగా"

"నువ్వు మంచివాడివికదూ?"

తండ్రీ కొడుకుల సంభాషణలకూ నంతోషిస్తూ నుంచుంది సురేఖ.

"రేఖా! మరిసేను వెళ్లొస్తా!

ఒరేయ్ బాబూ, టాటా!"

"టా, టా!!!" అంటూ చేయూపాడు బాబు.

* * * *

సాయంకాలం అయిదయింది.

సురేఖ చక్కగా అలంకరించుకుని బాబుకి మంచిబట్టలు తొడిగి స్నేహితురాలికోసం పోర్టికోలోనుంచుంది ఏదో ఆలోచిస్తూ పరధ్యానంగా ఉన్న సురేఖకి తనముందు కారాగటంవల్ల తెప్పరిల్లి తలపైకెత్తింది.

ప్రభా ఆమెభర్త సుందర్.

ప్రభని చూడగానే సురేఖ పరుగున వెళ్లి స్నేహితురాలి చేయిపట్టుకొని ఊపేసింది. వారి స్నేహంచూసిన సుందర్‌కి చాలా సంతోషమనిపించింది.

"సురేఖా! పాపం ఎవరికోసరం అంతగా ఆలోచిస్తున్నావ్" అంది ప్రభ.

సురేఖా వాళ్లది చక్కని చిన్న మేడ. చూడముచ్చటగా ఉంటుంది. ఇంటి చుట్టూ చక్కని పూలతోట. చిన్న గేటు దానికి యిరుప్రక్కలా కొబ్బరిచెట్లూ కాంపౌండ్, చూడటానికి చాలా అందంగా ఉంటుంది.

ప్రభ లోపలికి రాగానే, "రేఖా! ఎంత చక్కగాఉంచే మీ యిల్లు, భలేగా తయారుచేశారే?" అంది.

"అయితే యింత పెద్దదానివై వాకూడా ఆ పొగిడేబుద్ధి పోనిచ్చావు కాదే!" అంది సురేఖ. అంతలో సుందర్ అందుకుని, "ఎలాపోతుంది చెల్లాయ్? అది ఆడవాళ్లకు ఉగ్గుతో నేర్పినవిద్య" అని భార్యవంక చూచాడు. ఇంతలో పైట కారాగిన చప్పుడైంది.

"అదిగో! బాబుకూడా వచ్చారు" అంది సురేఖ. అప్పుడే లోపలికి అడుగు పెడుతున్న సగేష్.

"హలో! మిస్టర్ సుందర్ గుడ్ ఈవెనింగ్!!" అంటూవచ్చి సుందర్‌కి షేక్ హాండ్ యిచ్చాడు.

"అయితే నువ్వేనన్నమాట రేఖ స్నేహితురాలి భర్తవి. ఎవరో అనుకున్నా" అన్నాడు.

"అయితే మీకు ముందే తెలుసన్న మాట మాఅన్నగారు!", అన్నది సురేఖ ఆశ్చర్యంగా.

ఇంతలో పనిమనిషివచ్చి ట్రేలో కప్పులలో కాఫీని టేబుల్ మీద పెట్టింది. సురేఖ సలుగురికీ కాఫీ యిచ్చింది

"ఏమండీ! మా రేఖ ఎంతబాగా పాడుతుందో తెలుసా? పాడితే కోయిలే!" అంది ప్రభ.

"అయితే ఒకపాటపాడండి" అన్నాడు సుందర్.

"ఏమండోయ్! మీరు పొరపడుతున్నారు మా రేఖపాడితే కాకులు అరిచినట్లే" అన్నాడు సగేష్. భార్యవంక చూస్తూ, రేఖను ఏడిపించటమంటే సగేష్‌కి చాలాయిష్టం.

అందరూ ఒక్కసారి గట్టిగానవ్వారు సురేఖమాత్రం నవ్వలేకపోయింది. అది గమనించాడు సగేష్. ఇంతలో బాబు సురేఖ ప్రక్కకువచ్చి" మరే! అమ్మా! అత్త ఈమేనా?" అన్నాడు ముద్దుగా!

"ఒరేయ్! బుడంకాయ్! ఎక్కడ నక్కిఉన్నవ్. అరే! నిన్నుచూడ నేలేదు ఇటురా!" అని శంకర్‌ని దగ్గరికి తీసుకుని వాడికోసం తెచ్చిన రైలుపెట్టె, బిస్కెట్ పొట్లాం యిచ్చింది ప్రభ. అది చేతిలోపడగానే తీసుకొని బయటికి పరుగుతీశాడు.

వాడి కొంటెతనానికి అందరూ నవ్వారు. సురేఖకి మటుకు సంతోషం కలగలేదు: ఆమె అహం దెబ్బ తిన్నది. వాళ్లలో తనని అవమాన పరిశాడని మనస్సుతడికీపోయింది అంతకుముందున్న ఉత్సాహం సంతోషం లేవు. సురేఖని చిన్నప్పటి నుండీ చాలాఅల్లారుముద్దుగా పెంచారు

ప్రభా సుందర్, "ఇక వెళ్లొస్తాం" అంటూ లేచారు. సురేఖ సగేష్. వాళ్లని సాగనంపటానికి గేటు వరకూ వెళ్లారు.

"రేఖా! రేపు ఇంటివద్దగర ప్రశాంతంగా మాట్లాడుకుందాం, తప్పకుండా వస్తావు కదూ?"

"తప్పకుండా"

సగేష్ హాల్లని దిగబెట్టడానికి వెళ్లాడు.

* * * *

ఆ రాత్రి సురేఖకి నిద్రే పట్టలేదు. అన్నం కూడా తినబుద్ధికాలేదు. రేఖ తినలేదని సగేష్ కూడా అట్లాగే పడుకున్నాడు.

తల విపరీతంగా నొప్పిగా ఉంది. ఏడుస్తూ పిచ్చి పిచ్చిగా ఆలోచిస్తూ కూర్చుంది. ఈ ప్రపంచంతో తనకి పని లేనన్నట్టు పోయిగా నిద్రపోతున్నాడు సగేష్. ఆ ముఖం చూచేటప్పటికి జాలి వేసింది. అయినా మనసు సరిపెట్టుకోవడం లేదు.

వెంటనే లేచి టేబుల్ దగ్గరకు వెళ్లి టేబుల్ లైటు వెలిగించి పేపర్ తిప్పి వ్రాయటం మొదలు పెట్టింది. శ్రీ వారికి,

నమస్కారములు.

అడది అని నన్ను వాళ్లలో ఇంత చులకనగా మాట్లాడతారని నేనుకలలో కూడా అనుకోలేదు. అందులో ప్రేమించి పెళ్లి చేసుకున్న వారు ఇంతగా అవమానపరుస్తారని అనుకోలేదు. కనుకయిన్నాళ్లూ ఏ వస్తువునైతే ప్రేమతో చూచారో ఆ వస్తువే కొన్ని రోజులు మీకు దూరంగా ఉంటుంది. బహుశా మీకు యిప్పుడప్పుడే కనబడను.

శలవ.

సురేఖ.

వ్రాయటం పూర్తిచేసి పైమండ్రికింది వరకు ఒకసారి చదువుకుని మడత పెట్టి తలక్రింద పెట్టుకుని పడుకుంది.

* * * *

"ఏమేవ్! అమ్మాయివచ్చిందియిట్రా" అని భార్యను కేకవేశారు రామయ్యగారు.

"ఆఁ!ఆఁ! ఏమిటీ ఆ మ్మాయి వచ్చిందా? అల్లుడుకూడా వచ్చాడా?" అంటూ తల్లి జానకమ్మగారు వంటింట్లో నుండి వచ్చింది చేతులు కొంగుతో తుడుచుకుంటూ.

"అదేమిటే! ఒక్క ఉత్తరమ్ముక్కయినా రాయటంలా హాఠాత్తుగావచ్చావేంటి" అని ఆదుర్దాగా అడిగింది.

"ఆఁ....ఆఁ....ఏమీ లేదమ్మా" అని తడబడుతూ, "మిమ్మల్ని చూడాలనిపించింది, వచ్చేశాను. వారికేమో లీవు దొరకలేదు, సరేలే అని నేనొక్కదాన్నే వచ్చేశాను." అనిచెప్పి పెద్దబరువు దించినదానిలా ఒక్కసారిట్టూర్పు వదిలింది.

బాబు అప్పుడే కాతదగ్గర ఆడుకోవడం మొదలుపెట్టాడు.

"అదేమిటే, దాన్ని లోపలికి రాకుండానే వీధిలో నిలదీసి అడుగుతావేమిటి? లోపలికి వెళ్లమ్మా!" అన్నారు.

ఇంతలో అక్కడినుండో లోపలికి వస్తూ, రేఖా! ఎప్పుడే రావండం? అన్నాడు అన్న శ్రీకర్. లోపలికి వచ్చిన కార వస్తూవస్తూనే. "ఏమ్మా! మరదలా! ఏదన్నా విశేషమా ఏమిటి, చెప్పా పెట్టకుండా ఇలా ఊడిపడ్డావు, మరి అన్నగారిని తీసుకురాలేదేమిటి" అన్నది నవ్వుతూ.

"వింతలూ, విశేషాలు ఏమీ లేవు వదినా! మిమ్మల్ని చూడాలనిపించింది. వచ్చేశాను"

ఉండు కారా! కాస్తకాళ్లూ చేతులూ కడుక్కోనీ! " అన్నాడు నవ్వుతూ అన్న.

రోజులు గడిచిపోతున్నాయ్. సగేష్ వద్ద నుండి ఉత్తరం రాలేదు.

"ఛీ! నేనెందుకు వచ్చేశాను. ఏమంత తప్పుపని చేశారని నేను వచ్చినట్టు"అనుకున్నది.

కూతురి ప్రవర్తనకి తల్లి, తండ్రి అన్నా, వదినా, ఆశ్చర్య పోతున్నారు. ఎప్పుడు అల్లుడి సంగతి ఎత్తినాతప్పించుకుంటుంది.

నెలలు గడిచిపోతున్నాయ్.

సగేష్ వచ్చి తమాపణ కోరాలి. నేను వెళ్లాలి. అనుకుంది.

కాని అనుకున్నది ఒకటి, అయింది మరొకటి.

ఒక రోజు ఉదయం తొమ్మిదిన్నర ప్రాంతంలో పోష్టుమాను వచ్చి కేక పెశాడు. ఆ కేక విని ఒక్క పరుగున బయటికి వచ్చింది సురేఖ.

"టెలిగ్రాం" అన్నాడు.

అప్పుడే మనసులో ఏదోఅనుభవాన్ని కోరుతున్నది. గుండెను కాస్త అదుపులో పెట్టుకుని. వణికే చేతులతో సంతకం పెట్టి కవరు అందుకుని చించి చూచింది. ఆ టెలిగ్రాం చూడగానే వెంటనే మూర్ఛ వచ్చి పెద్ద పర్వతం పడ్డట్టు నేల మీద కూలిపోయింది.

ఆ చప్పుడువిని తల్లి, తండ్రి అన్న, వదిన, పరుగుపరుగున వచ్చారు. తండ్రి టెలిగ్రాం చదివి స్థంభించిపోయారు. భర్త బాలకం చూచిన జానకమ్మగారు, "ఏమయిందండి అలా అయిపోయారూ" అనడిగింది ఆదుర్దాగా.

"ఆఁ....ఆఁ...." అని తడుకునిన రామయ్యగారు అల్లుడు యిక్కడికి రావటానికి ప్రయాణమయ్యి, జీప్‌లో వస్తూయుంటే మధ్యలో యాక్సిడెంటు అయ్యి మరణించాడు." అనిచెప్పి వచ్చే దుఃఖాన్ని ఆపుకోడానికి ప్రయత్నిస్తున్నారు.

శ్రీకర్, కార, అవార్తవినిస్థంభించిపోయారు.

అరగంట తరువాత మూర్ఛలోంచి మేలుకొని నెమ్మదిగా లేచికూర్చుంది సురేఖ. మృతకళేబరాన్ని కడసారి చూడటానికై ఆసుపత్రికి బయలు దేరింది.

* * * *

తలుచుకుంటేనే అయోమయంగా ఉంది తన సగేష్ ఈ లోకంలో పని లేనట్టుగా తనని బాలుగు సంవత్సరాల జాబునీ, వదిలివెళ్లిపోయారు. ఛీ! నేను చేసింది ఎంతచెడ పని. నేను యిటురాక పోతే నా సగేష్‌నా వే ఉంటేవారు. తన సగేష్ లేనిదే ఈ బ్రతుకు ఎందుకు? ఈ జీవితమే వ్యర్థం....అ ని విచ్చిపిచ్చిగా ఆలోచిస్తూ వచ్చేదుఃఖాన్ని ఆపుకుంటూ ఒక్క అంగలో వారుచేరింది.

ఇంకేముంది. ఒకప్పుడు ఏమనిని మీద ఆధారపడి ఎన్ని తియ్యనికలలు కన్నదో. ఆ మనిషి భౌతిక దేహాన్ని ఇప్పుడు చూడవలసి వచ్చింది. సగేష్ శవాన్ని ఒక యినుప మంచం మీద పడుకోబెట్టి నిండా ముసుగు కప్పారు. నెమ్మదిగా వడికే చేతులతో ఆ బట్టను తొలగించింది ఆ రూపును చూడగానే ఒక్కసారి అదిరి పడి వెక్కి వెక్కి ఆరిగింది. సగేష్ !!....అని ఒక్క పెద్ద కేక వేసి అమాంతం కళేబరం మీదపడి వెక్కి వెక్కి ఏడ్చింది సగేష్! నన్ను ఒక్కదాన్ని వదిలి వెళ్లిపోయారా! అని బావురు మంది.

"రేఖా!.... రేఖా!....ఏయ్ నిన్నే!! ...." అని తట్టి లేపాడు సగేష్.

"ఆఁ.... ఆఁ.... ఎవరు సగేష్?మీరేనా? బ్రతికే ఉన్నారా?" అని ఒక్కదూకున మంచం మీద నుంచి క్రిందికి దూకి, సగేష్ పాదాలపై వ్రాలింది.

"అరే! రేఖా ఏడుస్తున్నావేమిటి? ఏదయినా కలవచ్చిందా!" అన్నాడు ఆదుర్దాగా సగేష్.

"అయితే నేను కలకన్నానన్న మాట!" సగేష్ ఆశ్చర్యంగా "అవటమేమిటి! బ్రతకట మేమిటి" అన్నాడు నవ్వుతూ.

సురేఖ జరిగినదంతాచెప్పింది. అంతా విని. అయితే యీ జన్మలో మనకూ, మన దాంపత్యానికీ ఏ విధంగానూ విడబంధం లేదు" అన్నాడు కళ్లు మూసుకుని.

"అవునుకాని రాత్రి కోపమంతా ఎక్కడికిపోయింది?" అన్నాడు నవ్వుతూ సగేష్.

ఇంతలో ఎక్కడో "శ్రీ వెంకటేశ్వర సుప్రభాతం" నన్నగా వినబడుతున్నది.

ఆ ఉదయం ప్రకృతి చల్లగా హాయిగావుంది. చల్లని పిల్లగాలులు మెల్లగా వీచసాగాయి. తూర్పుదిక్కున సూర్యుడు మొగమాటపడుతున్నాడు.

కూతురు చేతులలోనుండి ఉత్తరంతీసి చదివి స్థంభించిపోయారు. భర్త బాలకం చూచిన జానకమ్మగారు, "ఏమయిందండి అలా అయిపోయారూ" అనడిగింది ఆదుర్దాగా.

"ఆఁ....ఆఁ...." అ ని తడుకునిన రామయ్యగారు అల్లుడు యిక్కడికి రావటానికి ప్రయాణమయ్యి, జీప్‌లో వస్తూయుంటే మధ్యలో యాక్సిడెంటు అయ్యి మరణించాడు." అనిచెప్పి వచ్చే దుఃఖాన్ని ఆపుకోడానికి ప్రయత్నిస్తున్నారు.

శ్రీకర్, కార, అవార్తవినిస్థంభించిపోయారు.

అరగంట తరువాత మూర్ఛలోంచి మేలుకొని నెమ్మదిగా లేచికూర్చుంది సురేఖ. మృతకళేబరాన్ని కడసారి చూడటానికై ఆసుపత్రికి బయలు దేరింది.

* * * *

తలుచుకుంటేనే అయోమయంగా ఉంది తన సగేష్ ఈ లోకంలో పని లేనట్టుగా తనని బాలుగు సంవత్సరాల జాబునీ, వదిలివెళ్లిపోయారు. ఛీ! నేను చేసింది ఎంతచెడ పని. నేను యిటురాక పోతే నా సగేష్‌నా వే ఉంటేవారు. తన సగేష్ లేనిదే ఈ బ్రతుకు ఎందుకు? ఈ జీవితమే వ్యర్థం....అ ని విచ్చిపిచ్చిగా ఆలోచిస్తూ వచ్చేదుఃఖాన్ని ఆపుకుంటూ ఒక్క అంగలో వారుచేరింది.

ఇంకేముంది. ఒకప్పుడు ఏమనిని మీద ఆధారపడి ఎన్ని తియ్యనికలలు కన్నదో. ఆ మనిషి భౌతిక దేహాన్ని ఇప్పుడు చూడవలసి వచ్చింది. సగేష్ శవాన్ని ఒక యినుప మంచం మీద పడుకోబెట్టి నిండా ముసుగు కప్పారు. నెమ్మదిగా వడికే చేతులతో ఆ బట్టను తొలగించింది ఆ రూపును చూడగానే ఒక్కసారి అదిరి పడి వెక్కి ఆరిగింది. సగేష్ !!....అని ఒక్క పెద్ద కేక వేసి అమాంతం కళేబరం మీదపడి వెక్కి వెక్కి ఏడ్చింది సగేష్! నన్ను ఒక్కదాన్ని వదిలి వెళ్లిపోయారా! అని బావురు మంది.

"రేఖా!.... రేఖా!....ఏయ్ నిన్నే!! ...." అని తట్టి లేపాడు సగేష్.

"ఆఁ.... ఆఁ.... ఎవరు సగేష్?మీరేనా? బ్రతికే ఉన్నారా?" అని ఒక్కదూకున మంచం మీద నుంచి క్రిందికి దూకి, సగేష్ పాదాలపై వ్రాలింది.

"అరే! రేఖా ఏడుస్తున్నావేమిటి? ఏదయినా కలవచ్చిందా!" అన్నాడు ఆదుర్దాగా సగేష్.

"అయితే నేను కలకన్నానన్న మాట!" సగేష్ ఆశ్చర్యంగా "అవటమేమిటి! బ్రతకట మేమిటి" అన్నాడు నవ్వుతూ.

సురేఖ జరిగినదంతాచెప్పింది. అంతా విని. అయితే యీ జన్మలో మనకూ, మన దాంపత్యానికీ ఏ విధంగానూ విడబంధం లేదు" అన్నాడు కళ్లు మూసుకుని.

"అవునుకాని రాత్రి కోపమంతా ఎక్కడికిపోయింది?" అన్నాడు నవ్వుతూ సగేష్.

ఇంతలో ఎక్కడో "శ్రీ వెంకటేశ్వర సుప్రభాతం" నన్నగా వినబడుతున్నది.

ఆ ఉదయం ప్రకృతి చల్లగా హాయిగావుంది. చల్లని పిల్లగాలులు మెల్లగా వీచసాగాయి. తూర్పుదిక్కున సూర్యుడు మొగమాటపడుతున్నాడు.

"నభూతో నభవిష్యతి"

(8వ పేజీ తరువాయి)

అటులే పోతనది యొక ప్రసిద్ధకవనము ఈశైలి, ఈనరళి, ఈవరకు ఎవరూ అనుకరించనట్టిది. పాండిత్యమూ అపమానము పదపారవశ్యమూ లలితమధురములు, ప్రయోగచాతురియా భక్తిరసపోషకరము, కవితాపాకమా ద్రాక్షాపాకము ఇట్టి వానితో ఈతనిపద్యములు ఒక ప్రత్యేక లక్షణములతో అలరారుచున్నవి.

ఈతని కవనమున సంస్కృతపు పాలు హెచ్చినను పద, పాదాంతములు తూచినట్లుండి, తీర్చినట్లు రసభావములై అంత్యప్రాసలతో దొరలిపోవుట మొక రమణీయతను గలిగించును. ఈ గుణములకుగాను యథార్థమైన ఈతని ప్రతిజ్ఞ యొకటి యున్నది.

"కొందలకు తెలుగు గుణమగు,
కొందలకుసంస్కృతంబు గుణమగు
రెండున్ గొందలకు గుణమగునే.
సుందర మెప్పిఁడు గృతుల
సయ్యెయెడలన్"

కవితలో మరొక ముఖ్య విశేషము క్రియాపదములతో పద్యము ప్రారంభించుట.

"ఉబుకుస్ కుంభయుగంబుపై హరి
క్రియన్ హుమ్మంచు బాదమ్ములం
దిబుగుస్ గంఠము పెన్నుదన్న
వెగయన్ హేలాగతిన్ హాలమున
బబుచున్నగ్గుగదాంకుముంచుమునుగుస్
శల్యంబులున్ దంతముల
నిబుగున్ పేయుచుఁబొంచి పొంచి
కదియున్ వేదండయూథోత్తముస్"

"చదివించిరి నను గురువులు.
చదివితి ధర్మార్థ ముఖ్య
శాస్త్రంబులు వేఁ.
బదినవి గలవు పెక్కులు
బదువులలో మర్మమెల్లఁ
జదివితిఁ దండ్రీ!
"కనియె న్నారదుడంతన్ 1-8?"
"పూరింతు న్" "తారితాంతఖన్యము".

ఇలా ఎన్నో పరిచయపచ్చును. ఇంక విశేషణములతో మొదలిడి పరామర్శాలతో చెప్పబడిన పద్యాలు.

"భూషణములు వాటికినము, వేషణ
ములుమృత్యు చిత్త భీషణములు
హృత్తోషణములు కల్యాణ వి శేషణ
ములు హరిగుణోష చిత్తభూషణముల్"

"భూషణములు చెవులకు బుధ తోషణములనేక జన్మదురి శౌమవిని, శ్రోషణములు మంగలతర, పోషణములు గరుడగమను గుణభూషణముల్".

"తోడన్, తోన్, అయి, మొదలగు విభక్తి రూపములతో పద్యాలు పెక్కుగానవస్తాయి.

"జాటంబా చలనంబుతో, భుజనట ద్దమిల్ల, బంధంబులతో, జాటిముక్త కుచంబుతో సద్భుధ చంచత్కాంచితో శీర్ణలాలాటాలేపముతో మనో హారకరాల గ్నోత్తరీయంబుతో, గోటీంద్ర ప్రభ కోసు రోజ భర సంశోవ
ద్విలగ్నంబుతోన్".

"భటసంఘంబులతో రథావళులతో
భ్రదేభయూథంబుతో"
"పరుడై, ఈశ్వరుడై, మహిముడై
ప్రాదుర్భవస్థాన సంహరణ క్రీడనుడై"
"రాకేందు బింబమై, రవిబింబమై
యెప్పు నీరజాతక్షణ నెమ్మొగంబు,
కందర్పకేతువై, మనదూనుకే తువై,
యలరు పూబోడి చిత్రాచలంబు"

"భావజుపరిధియై, ప్రళయార్యుపరి
ధియై, మెఱయునాకృష్టమై మెలత
చావ, మమృత ప్రభావమై, యమృత
సందోహమై, తనరారునింతి–
సుదర్శనంబు"

అ. వె. "హర్షదాయియై, మహారోష
దాయియై, పరగుముద్దరాల
బాణవృష్టి హారికి, నరికి చూడ నందంద
శృంగార
వీర రసములోలి విస్తరిల్ల".

–సశేషము.

"హోం వర్క్"

(8వ పేజీ తరువాయి)

మోతున్నాయి. శశి వర్షంతో పోటీ పడ్డట్లే పరుగుదీసినట్లే చేసింది చివరికి శశి పది నిమిషాల్లో ఇంటి ప్రాంగణంలో అడుగుపెట్టింది. విచిత్రం! మరు నిమిషంలోనే వర్షం తగ్గుముఖం పట్టింది. ఈ లోగా శశి ఎట్టలు మార్చుకుంది.

"అమ్మా! కాఫీ ఆంటు శశి వంటగదివైపున చూచింది.

"ఎప్పుడొచ్చావే? ఎక్కడ తడిసి పడసయి పోయావో నని భయపడిపోతున్నా"వచ్చినకూతుర్ని చూసి అంది తల్లి.

ఆ యింట్లో అరింటికల్లా కాఫీత్రాగే అలవాటుంది. ఆ వేళకు ఎవరువల్లనా కాఫీ తప్పకుండాచిక్కుతుంది. వేళగాని వేళ ఎవరు వచ్చినా కాఫీమాత్రం అడిగినా ఎవ్వరు క్షమాపణ కోరుకోవడం తప్ప.

"కాస్తా తడిసానమ్మా! బట్టలు మార్చుకున్నానిదో" అంటు తను వేసుకున్న వి చూపుతూ ప్రక్కన చేరకూర్చుంది.

"అయ్యో! తల్లీ, నెత్తంతా తడిసిపోయించిగా" అంటు కొంగుతో బాగా తుడ్వసాగింది అక్కున చేర్చుకొని.

"తుడుచుగుడ్డతో తుడ్చుకు నాన్నమ్మా"

"ఏం తుడ్చుకున్నావో ఏమో తల్లీ నెత్తి చూరులా ఒడుస్తుంది" అని మరింతగా తుడ్వసాగింది.

శశి తల్లికి ఒక్కగానొక్క కూతురు. తొలిచూలు. మలిచూలు ఇంతవరకూ లేదు. అడబిడ్డయినా మగబిడ్డయినా అదేనని ఎంతో అల్లారుముద్దుగాపూలల్లో పెట్టి పెంచుకుంటుంది.

పొయ్యిమీదిపాలు పొంగుకొచ్చాయి తల్లి వాత్సల్యంలాగా.

కాగినపాలు డికాషను కలుపుతూ శశిని శక్కరతెమ్మంది. శశి తెచ్చి పెట్టింది. తల్లి వోకప్పెడు కాఫీ చేసి ఇచ్చింది. శశి వణుకు పట్టి గొంతులో వేడివేడి కాఫీ పడేసి హోంవర్కు చేసుకోవడానికి తన గదికి వెళ్ళింది.

వర్షం ఇంకా తగ్గలేదు.

శశి ముందుగా తెలుగు ప్రశ్నపత్రాన్ని తీసుకుంది. పర్సు తెరచి పెన్ను తీసుకోబోయింది. అందులో రూపాయనోటు కనిపించింది. పాతనోటు ఈ మధ్యన నాన్నగారు అన్ని పాతనోట్లే పట్టుకొస్తున్నారు. ప్రభుత్వంపాతనోట్ల స్థానే క్రొత్తనోట్లు వేయడం లేదుట. ఓ రెండు మూడు మాసాల నరకు పాతబాటినే సర్కులేట్ చేస్తున్నారుట ప్రభుత్వం చేస్తున్న పొదుపుల్లో అదొకటిట. క్రొత్తనోట్ల పరిమాణం తగ్గించి వేయడముకూడా పొదుపేనట. కంటికింపయినా లేవని, అని తలితో అన్నపుడు వింది శాను.

ఆ పాతనోటు అమ్మ పాలీపెయించుకోడానికి ఇచ్చింది. పాపులో డబ్బులు చెల్లించకుండా వచ్చేసిందని శశి వెంటనే గ్రహించింది. ఎంత పొరపాటు చేసింది శాను. తనకొందరపాటే అంతపని చేసింది. అదయినా హోంవర్కు మూలంగాలేచిన వేళావిశేషం మంచిది. దుకాణం వారుడూ మరిచిపోయాడు. లేకపోతే తనసొక్క దొంగలా పట్టబడేది. నలుగురిముందు నోరు కదుపలేకుండా ఉండవలసి వచ్చేది. వాస్తవం ఎంత వివరించినా ముక్కు – మొహం తెలియనివారు వారెందుకు నమ్ముతారు. బాగాఎరిగిన తమటీచరే రమను నమ్మలేకపోయింది. అలాంటప్పుడువాళ్ళు తన మాటలెందుకు నమ్మాలి? తలచుకున్నంతనే ఒళ్ళు పటిపోతుంది. గుండె దడదడలాడుతుంది. తను రోజూ ఆ దారిలో వెళ్తుంది. "తను గుర్తిస్తే! ఐనా ఇది నీతికాదు: ధర్మంకాదు. వెళ్ళి డబ్బులు చెల్లించాల్సిందే! నుకుంది.

అంతలోనే శాను పెన్ను కొన్నవాటి సంఘటన గుర్తుకొచ్చింది. ఆ దుకాణంలోనే ఆపెన్ను పావుతక్కువ మూడు రూపాలక్కొంది. మూడు రూపాయలిచ్చింది. తిరిగి పావలా తీసుకోడం మరచి మెట్లుదిగి సగందూరం నడచి వచ్చింది. అది గుర్తుకొచ్చి మళ్ళీ ఆ దుకాణం దాకా వెళ్ళి డబ్బు లడిగింది. అతను డబ్బులిచ్చానన్నాడు. ఎక్కడ పడేసుకున్నావో నన్నాడు. శాను తోటి వివరించి చూసింది. కాని అతను సుతరాము ఒప్పుకోలేదు. విసిగి శాను తిరిగి వెళ్ళింది. ఆనాడుతనకు కల్గిన కష్టానికి ఈనాడు మూడింతలు కలిసివచ్చింది. వెళ్ళి డబ్బులివ్వ నక్కరలేదనిపించింది శశికి. అయినా అంతరాత్మ మందున్న ఆత్మ అందు కంగీకరించలేదు.